రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com





గురువారం | 21-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 677 పేజీలు: 2 వెల: రూ.2

# రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు.. మెరుగైన ప్యాకేజీ

* అన్ని వసతులతో కూడిన కాలనీలో ఆదర్శవంతమైన లేఅవుట్ గా తీర్చిదిద్దుతాం
* భూములు త్యాగం చేసిన రైతులకు న్యాయం చేస్తాం
* ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
* కర్లపాలెం ఎస్టీ కాలనీవాసులకు ఇళ్ల పట్టాల పంపిణీ
* లాటరీ ద్వారా 80 మందికి ప్లాట్ల కేటాయింపు
* లబ్ధిదారులకు పట్టాలు అందించిన ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ









**గుడ్లూరు, మే 20 (జాతీయ వార్త):** రామాయపట్నం పోర్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన గుడ్లూరు మండలం సాలిపేట పంచాయితీలోని కర్లపాలెం ఎస్టీ కాలనీవాసులకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కొత్తగా కాలనీ నిర్మించబోతోంది. ఆ కాలనీలో 80మంది లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో బుధవారం ప్లాట్లు కేటాయించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ హాజరై, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున స్థలాలు కేటాయించినట్లు చెప్పారు. మొత్తం 8.26 ఎకరాల విస్తీర్ణంలో కాలనీ ఏర్పాటు అవుతోందని, ఇప్పటికే సీసీ రోడ్లు కూడా నిర్మించామని చెప్పారు. ప్రజల అవసరాల కోసం ఇంకా తాగునీరు విద్యుత్ సౌకర్యాలతో పాటు అంగన్వాడి భవనం, దేవాలయం, చర్చి, కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణాలు త్వరలోనే మొదలవుతాయన్నారు. మొత్తంగా కాలనీలో ఒక్కొక్కరికి సగటున 9 లక్షల చొప్పున 7.28 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. భూములు త్యాగం చేసిన రైతులకు న్యాయంచేసే బాధ్యత పాలకులపై ఉంది. కానీ గత ప్రభుత్వంలో ఆవులవారిపాలెం, మొండివారిపాలెం పునరావాస కాలనీల్లో, సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సౌకర్యాలన్నీ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే సాలిపేట గ్రామంలో 50 ఇళ్లు మిగిలిపోగా, వారు కూడా కొత్త కాలనీ కోరుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని, త్వరలోనే వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రామాయపట్నం సమీపంలో 28 కోట్లతో జెట్టీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, పోర్టుకు సహకరించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నానని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో రామాయపట్నం పోర్టు ఈఈ శివరాం, డిఈ మస్తాన్ రావు, ఏఈ గోపికృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ విజయ్ బాబు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ బాలకిషోర్, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు సోములు, పార్టీ నాయకులు చాపల రమణయ్య, అట్లా కోటయ్య, ఆవుల శ్రీను, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక






## 24న దూబగుంటకి
# గోరటి వెంకన్న రాక

**కందుకూరు, మే 20 (జాతీయవార్త):** కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని దూబగుంటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రజా వాగ్గేయకారుడు, మహాకవి, తెలంగాణ శాసన మండలి సభ్యులు డా. గోరటి వెంకన్న వస్తున్నారు. బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగే ఈ సభ లో ప్రముఖ సాహిత్య విమర్శకులు ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, వి.సి.కె. ఏపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జె.విద్యాసాగర్, బహుజన కళామండలి అధ్యక్షులు ఉదయభాస్కర్, కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య,ఎస్.డబ్ల్యు. ఎస్.ఎం.హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌడపేరు కోటిలింగం ,కళ్ళగుంట మోహనరావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చలంచర్ల బ్రహ్మయ్య, రిటైర్డ్ లెక్చరర్ కొప్పోలు కామేశ్వరి, నత్తా చిన్న నారయ్య, దాసరి బాలకృష్ణ, కట్టా సుచరిత, నత్తా అంకయ్య, తుమ్మా హరిబాబు పాల్గొని ప్రసంగిస్తారు. అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని డా॥బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బండి భగత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల
# సమస్యలను పరిష్కరించండి



**వలేటివారిపాలెం, మే 20 (జాతీయ వార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం మన రాష్ట్రానికి పదివేల కోట్లు కేటాయించాలని, మంచినీళ్లు,మజ్జిగ, పని ప్రదేశంలో టెంట్ సౌకర్యాలు కల్పించాలని, పేస్ యాప్ ను రద్దు చేయాలని, రెండు పూటలా పని పద్ధతిని రద్దు చేయాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పనిని,700 వేతనం యివ్వాలని కోరుతూ, కూలీలకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కళవళ్ల లో పంచాయతీ కార్యదర్శి యం. కార్తీక్ కి ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం బుధవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం వలేటివారిపాలెం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి దువ్వూరి జాన్ మాట్లాడుతూ పాలకులు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటం తగదు అని అన్నారు. ఉపాధి కూలీల సమస్యల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే పేతురు, ఉన్నం శ్రీరాములు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దంపతులకు
# మంత్రి పరామర్శ

**సింగరాయకొండ, మే 20 (జాతీయ వార్త):** సింగరాయకొండ మాజీ సర్పంచ్ షేక్ సంధాని భాష దంపతులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం సంధాని భాష భార్య హైదరాబాద్‌లో మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతం సింగరాయకొండలోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వారి నివాసానికి విచ్చేశారు. సంధాని భాష దంపతులతో మాట్లాడి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి ముల్లపూడి సత్యనారాయణ (సత్తి), టౌన్ పార్టీ అధ్యక్షుడు షేక్ యస్దాని, చీమకుర్తి కృష్ణ చైతన్య, సుదర్శి ప్రసాద్, పటాన్ సల్మాన్ ఖాన్, బ్రహ్మయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కందుకూరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు
# ప్రాధాన్యం

- చంద్రబాబు సహకారం వల్లే అభివృద్ధి
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- 1.9 కోట్ల నుడా నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



కందుకూరు, మే 20 (జాతీయవార్త): కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. 1.9 కోట్ల రూపాయల నెల్లూరు రూరల్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) నిధులతో, పట్టణంలోని పలు వార్డులలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి పోతురాజుమిట్ట వద్ద బుధవారం ఆయన భూమిపూజ చేశారు. అధికారులతో కలిసి ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. విస్తరిస్తున్న పట్టణ జనాభాను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుత రోడ్లను వెడల్పు చేయడంతోపాటు మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడం, అసంపూర్తిగా ఉన్నచోట కొత్త రోడ్లు నిర్మించడం, దెబ్బతిన్న రోడ్లపై కొత్త లేయర్ వేయడం లాంటి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. గతపడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రత్యేకహామీ మేరకు, నుడా నుంచి నిధులు విడుదలవుతున్నాయని, ముఖ్యమంత్రి అందిస్తున్న సహకారం వల్లనే పట్టణ రూపురేఖలు మార్చగలిగామని ఎమ్మెల్యే అన్నారు. రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు సంబంధించి నాణ్యత విషయంలో కఠినంగా ఉండాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, క్లస్టర్ ఇంచార్జి వడ్డెళ్ళ రవిచంద్ర, చల్లా నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ చల్లా మనోజ్, మంగపాటి శ్రీనివాసరావు, కోటపూరి శ్రీనివాసులు, మోసంగి ప్రసాద్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మురారిశెట్టి వెంకట సుధీర్, మురారిశెట్టి శ్రీకాంత్, గడ్డం మాలకొండయ్య, జక్కుల శ్రావణ్, గొంది నరసింహారావు, వార్డు అధ్యక్షులు అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546